Regd. No. H. NB. 18.

50th Year of Publication — స్వర్ణోత్సవ సంవత్సరం

ఏడు ప్రతి 50 పైసలు

శుక్రవారం 6-6-1980

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017
రెసి. 2027
అన్నిరకముల ఇనుపసామానులు,
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాతిని బొగ్గు (కోల్) కొలుకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 23

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోనహౌసపేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కం జాబితాలు, టైపెన్పబడు

# కౌన్సిల్ అభ్యర్థిత్వాలు-చెన్నారెడ్డినాయకత్వభవిష్యత్తు

## రోశయ్యా, షా అభ్యర్థిత్వాలకు వ్యతిరేకత

ఈ నెలాఖరుకు గడువు పై పోయే 23 కౌన్సిల్ స్థానాలలో 14 భర్తీ కావలసి వుంది. ఇందులో 10 మందిని శాసనసభ ఎన్నుకోవాలి; నలుగుర్ని గవర్నరు నామినేట్ చేయాలి. ఈ ఎన్నిక కార్యక్రమం కూడా ప్రకటితమైంది: జూన్ 28 తేది ఎన్నిక.

కౌన్సిల్ అభ్యర్థిత్వాల నిర్ణయంతో చెన్నారెడ్డిగారి నాయకత్వ భవిష్యత్తు ముడి పడి వుందని రాజకీయ పరిశీలకులంటున్నారు. అంటే అభ్యర్థుల నిర్ణయం ఆయన అభీష్టం ప్రకారం జరుగుతుందా, లేక వ్యతిరేకంగా జరుగుతుందా అనేది ప్రశ్న. చెన్నారెడ్డి నాయకత్వపు కొనసాగింపు విషయంలో హైకమాండు వైఖరికి కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయం ఒక సూచనగా వుండగలదనే వూహకూడా లేకపోలేదు.

అభ్యర్థులలో అందరిదీ ప్రతిష్ఠాకరమైన సమస్యగా వుండదు: ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగా ముఖ్యులైనవారి విషయమే ప్రతిష్ఠాకరంగా పరిణమిస్తుంది. సాధారణంగా తన మంత్రివర్గ సహచరులను



సెలక్టుచేయించుకోవడం, ఎన్నిక గావించుకోవడంలో ఏ ముఖ్యమంత్రి అయినా పట్టుదల వహిస్తాడు. అయితే తనకు ఇష్టంలేని వారిని తొలగించుకోవడానికికూడా ఇది మంచి అవకాశం. నిందవారిపైవేసి, తాను సులభంగా తప్పించుకోవచ్చు. ఇప్పుడు గడువైపోతున్న మంత్రులు నలుగురున్నారు- రోశయ్య, శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, రామదేవ్, శ్రీరాములునాయుడు. కౌన్సిల్ ఛేర్మెన్ శ్రీ ముఖాసిర్ షా మరో ముఖ్యుడు. తక్కినవాళ్ళు వృత్తసభ్యులు. మామూలు పరిస్థితుల్లో ఈ ఐదుగురు ఎన్నిక గావించబడాలి; వీరి ఎన్నిక ముఖ్యమంత్రికి ప్రతిష్ఠాకరం కావాలి.

సాధారణంగా ఇటువంటిది ఒకసమస్యే కాదు; ముఖ్యమంత్రి మాట అడ్డులేకుండా చెలామణి అయిపోతూ వుంటుంది. ఈ సారి ఇదొకసమస్యగా ఎందుకు చిత్రించబడుతున్నదంటే, చెన్నారెడ్డి నాయకత్వం విషయంలో ప్రచారమవుతున్న వదంతుల వల్లనే. మంత్రులలో శ్రీరాములునాయుడు విషయం ఏమోకాని; రామ్‌దేవ్, శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డిగార్ల అభ్యర్థిత్వం ఖాయమని పరిశీలకుల అభిప్రాయం. వీరు చెన్నారెడ్డిగారికి ముఖ్యులు; హైకమాండుకూ ఆక్షేపణలేనివారు. రామ్‌దేవ్ విషయంలో మొదటకొన్ని అనుమానాలుండినాయి; కాని ఆయన అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం అంత సులభంకాదంటారు.

కాని వివాదాస్పదంగా వుండేది, తారో పేరో తేలిపోవడానికి సూచనగా భావించబడేది మంత్రి రోశయ్య, ఛేర్మెన్ ముఖాసిర్ షా అభ్యర్థిత్వాలు. ముఖ్యమంత్రికి వీళ్ళిద్దరూ ముఖ్యులు: అంతరంగికులుగా భావింపబడుతున్నవారు. వీరి అభ్యర్థిత్వాలు, ఎన్నిక ముఖ్యమంత్రికి ప్రతిష్ఠాకరాలు. అందువల్ల ఈవిషయంలోనే, ముఖ్యమంత్రి వ్యతిరేకులుకూడా పట్టుదల వహిస్తున్నారంటున్నారు. వీటికి సంబంధించి హైదరాబాదులో గొడవేలేదు, ముఖ్యమంత్రికి అడ్డువుండదు, రాజకీయనాటకం అంతా ఢిల్లీలోనే. ఈ విషయంలో అసమ్మతీయులే కాదు, కొందరు మంత్రులు, పార్టీముఖ్యులు కూడా వేర్వేరుగానైనా ఒకేధ్యేయంతో పని చేస్తున్నట్లుంది. ఒక సిద్ధాంత ప్రాతిపదిక మీద రోశయ్య, షా అభ్యర్థిత్వాలను ఎగరగొట్టి, ముఖ్యమంత్రిని వెత్తివరచాలనే వుద్దేశ్యంతో అసమ్మతివర్గంవారు విశ్వప్రయత్నం చేస్తున్నారంటున్నారు. రోశయ్య, ముఖాసిర్ షా ఇటీవల ఇందిరా

—కొరవ 12వ పేజీలో

M. B., B. S.
&
B. Tech.,
(Entrance)
2nd Batch Classes from
15-6-80

N. B. : 2nd Batch కి అడ్మిషన్లు ప్రారంభమైనవి.

RAJU TUTORIALS

Head Office:
Near V.R.College
Nellore

Phone : 1843

Branch :
Opp. Fish Market
Nellore

తే 15.6.80 ది ఆదివారం ఉదయం 9 గం॥ నుండి
నెల్లూరు టౌనుహాలులో
ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్
మహాసభ జరుగును
★
"అఖిల భారత కిసాన్ సమ్మేళన్" నాయకులు మాజీకేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్; శ్రీ నరేంద్రసింగ్; హర్యానా మాజీముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్; శ్రీమతి చంద్రావతి; తమిళనాడు వ్యవసాయదారుల సంఘాధ్యక్షులు శ్రీ నారాయణస్వామి నాయుడు; ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి; శ్రీ గౌతు లచ్చన్న; శాసనసభ్యులు శ్రీ పి జనార్ధనరెడ్డి; శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి; శ్రీ యం. సుబ్రహ్మణ్యంరెడ్డి; శ్రీ సుంకర సత్యనారాయణ; శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు మరియు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు; పార్లమెంటు సభ్యులు; ప్రముఖ రైతాంగ నాయకులను ఆహ్వానించియున్నాము. ఆంధ్రప్రదేశ్ రైతాంగము విరివిగా పాల్గొని సభను జయప్రదము చేయకోరుచున్నాము.

16/537-1 నాగులమిట్టరోడ్డు
నెల్లూరు 524 001

బెజవాడ పాపిరెడ్డి
ఆహ్వాన సంఘ అధ్యక్షులు

బహిరంగసభ సాయంత్రం 6-30 గం॥కు

సెన్సార్ బోర్డా? సెన్స్‌లెస్ బోర్డా?

# 'ఎర్రగులాబీ' నచ్చింది- 'రెడ్ రోజ్' పనికిరాలేదు!

సినిమా పరిశ్రమపట్ల అవలంబించవలసిన విధానాన్నిగురించి, స్వాతంత్ర్యం వచ్చిన ఈ మూడు దశాబ్దాల కాలంలో, కేంద్రం ఒక స్పష్టమైన, నవ్యమైన అవగాహనకు రాలేకపోవడం చిత్రంగా కనిపిస్తుంది. అన్ని పంచవర్ష ప్రణాళికలూ, ఇన్ని దశ, ద్వాదశ సూత్రాలూ దేశాభివృద్ధికని ప్రకటించిన ప్రభుత్వం, సినిమా పరిశ్రమను జాతీయ ఆర్థికరంగంలో అంతర్భాగంగా గుర్తించినట్లు కనిపించదు. జాతి జీవనసరళి తీర్చిదిద్దగలశక్తి సినిమా ప్రక్రియకున్నదని, ఉపన్యాసాలలో ఒప్పుకుంటూనే, ఆచరణలోకి వచ్చేసరికి తప్పుకుంటూ వుంటారు. అంతర్ వైరుధ్యాలతో కూడిన సెన్సార్ విధానం నిర్మాతలని ఒకవిధంగా తికమకపెడుతున్నదనే చెప్పాలి. ఉదాహరణకు 'సిగప్పు రోజాగళ్' పేరుతో తమిళంలో నిర్మించబడి, బ్రహ్మాండంగా ప్రదర్శించబడిన భారతీరాజా చిత్రం తెలుగులో కూడా వచ్చింది. 'ఎర్రగులాబీ' గా. సెన్సార్‌వాళ్ళు ఆ చిత్రాన్ని చిన్నచిన్న కత్తిరింపులతో అనుమతించారు. అదేచిత్రం 'రెడ్‌రోజ్' పేరుతో, రాజేష్ ఖన్నా, పూనమ్‌ధిల్లాన్ వంటి భారీ తారాగణంతో, భారీపెట్టుబడితో హిందీలో నిర్మించబడి విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతున్నదశలో, ఇటీవల కేంద్రం దాన్ని నిషేధించినట్టు వార్తలొచ్చాయి. ప్రాంతీయ సెన్సార్ బోర్డుల మధ్య సమన్వయ రాహిత్యానికి ఇంతకంటే మంచి ఉదాహరణ దొరుకుతుం

—కొరవ 11వ పేజీలో



కొత్తఅమ్మాయిలు చాలామందివస్తున్నారు, కానీ ప్రతిభకలిగినవారుకొద్దిమందే కనబడుతున్నారు. కడకువరిశ్రమతో నిలబడగలిగేవారే. అట్లాంటివారిలో ఈ అమ్మాయి ఒకరైకావచ్చు. 'నాగమల్లి'లో కొత్తతార మల్లిక, పాతహీరో చంద్రమోహన్

# ప్రశ్నోత్తరావళి

వి. శ్రీమన్నారాయణ, ఆత్మకూరు

ప్ర: జాతీయ సినిమా అవార్డులు ఎప్పటి నుంచి ప్రకటిస్తున్నారు? అక్కినేని ఘంటసాల ఎవ్వరైనా ఇప్పటి జాతీయ అవార్డులు అందుకున్నారా?

జ: జాతీయ చలనచిత్ర బహుమతులను కేంద్రప్రభుత్వం 1953 నుంచి ప్రకటిస్తోంది. 1953 నుంచి 1965 వరకు వీటిని ప్రభుత్వ అవార్డులు (స్టేట్ అవార్డ్స్) అనేవారు. 1966 నుంచి వీటిని జాతీయ అవార్డులుగా వ్యవహరిస్తున్నారు. ఘంటసాలగారికి జాతీయ బహుమతులు లభించలేదు. అక్కినేనికికూడా ప్రత్యేకంగా జాతీయబహుమతులేమీ లభించలేదు కానీ, ఆయన నటించిన విప్రనారాయణ, అర్థాంగి, నమ్మినబంటు, మహాకవి కాళిదాసు, కులగోత్రాలు వంటి పలుచిత్రాలకు ప్రాంతీయ యోగ్యతా పత్రాలు, రజత పతకాలూ లభించాయి.

సి. ఎస్. ఆర్. మురళీకృష్ణ, నాయుడుపేట

ప్ర: షావుకారు జానకి కృష్ణకుమారికి అక్కగారా?

జ: ఔను.

ప్ర: నాట్యసుందరి ఎల్. విజయలక్ష్మి సినిమాల్లో నటించడంలేదెందుకని?

జ: దశాబ్దం దాటింది ఆమె పెళ్ళిచేసుకొని విదేశాలకు వెళ్ళిపోయి.

కె. రమణయ్య, బుచ్చిరెడ్డిపాలెం

ప్ర: ఎన్. టి. రామారావు నటించిన తొలి చిత్రం పేరేమిటి?

జ: మనదేశం (ఎల్. వి. ప్రసాద్, 1947)

సి. జగన్మోహన్, నెల్లూరు

ప్ర: కృష్ణ, నాగేశ్వరరావు, శోభన్‌బాబు, రామారావులను కలిసి సినిమా తీయడానికి నిర్మాతలు ముందుకు రారా? ఆ నలుగురూ తాము కలిసి నటించడానికి అంగీకరించరా?

జ: మీరుచెప్పిన నలుగురిలో ఏ ఇద్దరిని తీసినా ఇప్పటి భారీ నిర్మాణ [illegible] యాభై లక్షలవుతుంది సినిమాకి. నలుగురితో కలిసి తీస్తే అది ఎంత వంటి చిత్రమై వుండాలి! కోటిరూపాయల పెట్టుబడితో తెలుగుసినిమా తీసే నిర్మాత ఇంకా మద్రాసులో కాలు పెట్టినట్టు కనిపించదు. అటువంటి [illegible] చిత్రనిర్మాణం కనీసం వందమందికి

> ## ప్రశ్నోత్తరావళి
> పాఠకులు తమ ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
>
> పాదుషా
> 17, LAXMI COLONY
> T. NAGAR
> MADRAS 600 017

కనీసం సంవత్సరంపాటు భుక్తి కలిగిస్తుంది. తమ పారితోషికం తమకి లభించి, నలుగురూ నాలుగురాళ్ళు సంపాయించుకునే అవకాశం వుంటే ఆ నలుగురికీ కలిసి నటించడానికి అభ్యంతరమేమీ వుండదనే అనుకోవచ్చు.

కె. కల్లు కొండయ్య, గిలపాలదిన్నె

ప్ర: కృష్ణంరాజుకు పెళ్ళి అయిందా? పిల్లలెందరు? ఊరేది?

జ: కృష్ణంరాజు వివాహితుడే. పిల్లలింకా లేరని విన్నాను. సొంత వూరు మొగల్తూరు.

సి. హెచ్. బుజ్జిబాబు, రాటాకులదిన్నె

ప్ర: కృష్ణ, జయసుధ ఇంతవరకు కలిసి

—కొరవ 11వ పేజీలో







